చెత్త సేకరణ లోపభూయిష్టం

- అధికారుల ఆదేశాలు బేఖాతర్
- తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించినా ఫలితాలు శూన్యం
- కొరవడిన పర్యవేక్షణ



మినీ వాహనంలో తడి, పొడి చెత్తను తరలిస్తున్న కార్మికుడు

నెల్లూరు(బారకాసు) : తడి, పొడి చెత్తను వేరు చేసి తరలించాలనే నగరపాలక సంస్థ కార్యాచరణ ఆచరణకు నోచుకోవడం లేదు. వాస్తవానికి ఇళ్ల నుంచే చెత్తను వేరు చేసి తరలించేందుకు గానూ భారీగా నిధులు వెచ్చించి కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారంతో పాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అయినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఏ మాత్రం మారడం లేదు.

నిత్యం 300 మెట్రిక్ టన్నుల చెత్త తరలింపు

నగరంలోని 54 డివిజన్లలో దాదాపు ఎనిమిది లక్షల మంది నివసిస్తున్నారు. 150 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం గల నగరం నుంచి నిత్యం 300 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. వీటిలో తడి చెత్త 65 శాతం కాగా, పొడిది 35 శాతం ఉంటుంది. వీటి సేకరణకు గానూ ఏడాదికి దాదాపు రూ.60 కోట్లను వెచ్చిస్తున్నారు. చెత్త సేకరణకు సంబంధించిన 1,589 మంది పారిశుధ్య కార్మికులు ఉన్నారు. వీరిలో శాశ్వత సిబ్బంది 340 మంది కాగా, అవుట్‌సోర్సింగ్ ద్వారా నియమితులైన వారు 1249 మంది ఉన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరించేలా స్వచ్ఛ ఆటో కార్మికులకు అవగాహన కల్పించారు. అయినా వీటిని కలిపే ఆటోలు, ట్రాలీల్లో డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు.

లక్ష్యానికి తూట్లు

నగరపాలక సంస్థ పరిధిలో చెత్తను తరలించే మినీ వాహనాలు 146 ఉన్నాయి. వీటి ద్వారా ఇళ్ల నుంచి చెత్తను సేకరించి అల్లీపురం రోడ్డులోని డంపింగ్ యార్డుకు.. అక్కడి నుంచి దొంతాలిలోని పెద్ద డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ప్రస్తుతం 25కుపైగా మినీ వాహనాలు మూలనపడ్డాయి. మిగిలిన వాహనాలతో పాటు మరమ్మతులకు గురైన వాటి స్థానంలో ట్రాక్టర్లను అద్దెకు తీసుకొచ్చి ఏర్పాటు చేశారు. వీటి ద్వారా చెత్తను తరలిస్తున్నారు.

తడి చెత్తను ఉపయోగించి విద్యుదుత్పత్తి, సేంద్రియ ఎరువును తయారు చేసేందుకు ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలను అధికారులు రూపొందించారు. అయితే ఆ దిశగా అడుగులు ముందుకు పడిన దాఖలాల్లేవు.

ప్లాస్టిక్, ఇతర వస్తువుల విక్రయంపైనే దృష్టి

చెత్త సేకరణలో వచ్చే ప్లాస్టిక్, ఇతర వస్తువులను వేరు చేసి సమీపంలోని పాత ఇనుప సామగ్రి దుకాణాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి తరలించకుండా అదనపు ఆదాయంపైనే దృష్టి సారిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా స్వచ్ఛ ఆటోవాలాలను సంబంధిత అధికారులు నియంత్రించి విధులు సక్రమంగా నిర్వర్తించేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

క్లుప్తంగా

జాతీయ హాకీ పోటీలకు భాస్విక


భాస్విక

నెల్లూరు (స్టోన్‌హౌస్ పేట) : జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టులో నెల్లూరుకు చెందిన మల్లెం భాస్విక ఎంపికయ్యారు. ఇటీవల కాకినాడలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్–19 బాలికల రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనపరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. దర్గామిట్ట వద్ద ఉన్న ప్రగతి మహా విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న భాస్విక గతేడాది అండర్–14లో రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించారు. కాగా ఈ ఏడాది రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం పట్ల కోచ్ చందు, పీఈటీ ఝాన్సీ గురువారం హర్షం వ్యక్తం చేశారు.

పేదలకు అన్నదానం



నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలోని వెంకటేశ్వరపురంలో అయ్యప్పసేవా భక్తబృందం ఆధ్వర్యంలో గురువారం పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బృంద అధ్యక్షుడు నల్లారెడ్డి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, గత నెల 27వ తేదీ నుంచి ప్రతిరోజు అన్నదాన సంతర్పణ చేస్తున్నామని, దాతల సహాయంతో చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, నాగసుబ్బారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

డీసీ లిస్ట్ పూర్తిచేయని సిబ్బందికి నోటీసులు


సమావేశంలో మాట్లాడుతున్న సీజీఎం

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : ప్రతినెలా విద్యుత్ డీసీ లిస్ట్(డిస్కనెక్షన్ లిస్ట్)లను గడువులోగా పూర్తి చేయని సిబ్బందికి షోకాజ్ నోటీసులు అందజేయాలని ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ (రెవెన్యూ ఇంటర్నల్ ఆడిట్) కోట రాజశేఖర్ ధర్మజ్ఞాని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన బుజబుజ నెల్లూరు ప్రాంతంలో గురువారం పర్యటించి డీసీ లిస్ట్‌లో ఉన్న విద్యుత్ సర్వీసులను పరిశీలించారు. అనంతరం విద్యుత్ భవన్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో డీసీ లిస్ట్ ఎక్కువగా ఉందని, తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులు వినియోగదారుల నుంచి పూర్తిస్థాయిలో బిల్లుల వసూళ్లను చేపట్టాలని తెలిపారు. మీటర్లను ఇంటి బయట ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్‌ఈ విజయన్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శేషాద్రి బాలచంద్ర, సోమశేఖర్‌రెడ్డి, శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భానునాయక్, ఏఈ రాజాబాబు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ విజేతకు కలెక్టర్ ప్రశంస

నెల్లూరు(అర్బన్) : వరల్డ్ మెమోరియార్డ్ గోల్డ్ మెడల్ విజేత జయ్ బాలాదియా జైన్ కలెక్టర్ ఆనంద్‌ను కలెక్టరేట్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాను సాధించిన అవార్డును కలెక్టర్‌కు అందించి ఆయన చేతుల మీదుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

సమస్యల పరిష్కారానికి ఆందోళన


పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు

నెల్లూరు(బారకాసు) : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట వారు గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. నగరపాలక సంస్థ పరిధిలో 10, 14, 18 డివిజన్ల పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు గురువారం వేకువ జామున 5 గంటలకు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు, నగర నాయకులు బి.చంద్రమ్మ మాట్లాడారు. నగరపాలక సంస్థలో మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో జీవనం కష్టంగా ఉందని వాపోయారు. పనిచేస్తూ మరణించిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వ జీఓలు ఉన్నప్పటికీ అమలు చేయక పోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. విధి నిర్వహణలో అవసరమైన దుస్తులు, బూట్లు, పాదరక్షలు, నూనె, రక్షక పనిముట్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ధర్నాలో డీవైఎఫ్‌ఐ నెల్లూరు నగర కార్యదర్శి నరసింహ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్‌ఎం సునీల్‌కుమార్, ఎం.అశోక్, డ్రైవర్స్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జయకుమార్, మనోజ్, యూనియన్ నాయకులు లోకేష్, శ్రీనివాసులు, యోహాన్, రూబిన్, జ్యోతి, దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ఉంటాం

- జేడీ నాగేశ్వరరావు


మాట్లాడుతున్న జేడీ నాగేశ్వరరావు

నెల్లూరు(సెంట్రల్) : జిల్లాలోని మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అందిస్తూ అండగా ఉంటామని జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని బీవీనగర్‌లో ఉన్న మత్స్యశాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ప్రధానంగా తమిళనాడు బోట్ల విషయంలో ఎదురవుతున్న సమస్యను ప్రభుత్వానికి తెలియజేసి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

సురేష్‌రెడ్డికి అభినందన



నెల్లూరు(బృందావనం) : ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బీజేపీ నేత సన్నపురెడ్డి సురేష్‌రెడ్డిని నెల్లూరులో అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ ఆధ్వర్యంలో గురువారం సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పద్మశాలి సంఘీయులు పెద్దఎత్తున తరలివచ్చి సత్కరించారు. కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు నందం అశ్వత్థామ, అఖిలభారత కేంద్ర కమిటీ సభ్యులు రామనాథం రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమా గోపాల్, కార్యదర్శి కాసా శ్రీనివాసులు, నేతలు జె.వేణుగోపాలయ్య, మార్కాపురం లక్ష్మీనారాయణ, సీహెచ్.సుబ్రహ్మణ్యం, జె.సుధాకర్, ఎ.రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అనధికార మద్యం విక్రయాలపై దాడులు

నెల్లూరు(క్రైమ్) : నగరంలో అనధికార మద్యం విక్రయాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నెల్లూరు–1 ఎస్సై మురళీకృష్ణ తన సిబ్బందితో కలిసి గురువారం దాడులు చేశారు. సంతపేటలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మూలాపేటకు చెందిన నజీర్‌బాషాను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 10 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని నిందితునిపై కేసు నమోదు చేశారు.

ఊపిరితిత్తుల జబ్బులకు అధునాతన చికిత్స


పేషెంట్‌కు ఈబీయూఎస్ ప్రొసీజర్స్ చేస్తున్న డాక్టర్ కౌశిక్‌రెడ్డి

నెల్లూరు(అర్బన్) : నగరంలోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఇప్పటివరకు 50 మందికి ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బులకు అధునాతన ఎండోబ్రోన్చియల్ అల్ట్రాసౌండ్ (ఈబీయూఎస్) ప్రొసీజర్స్ చేసి వారి ప్రాణాలు కాపాడామని ఆస్పత్రి ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ కాటంరెడ్డి కౌశిక్‌రెడ్డి తెలిపారు. తీవ్ర ఆయాసంతో తమ ఆస్పత్రికి వచ్చిన నగరానికి చెందిన 70 ఏళ్ల వృద్ధుడికి గురువారం ఈబీయూఎస్ ద్వారా ఊపిరితిత్తుల్లో ఉన్న గడ్డను తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో అధునాతన పల్మనరీ డయాగ్నొస్టిక్స్ కలిగిన ఏకైక ఆస్పత్రి మెడికవర్ అని తెలిపారు. ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చుతున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

శంకరమఠంలో చోరీ

నెల్లూరు(క్రైమ్) : మూలాపేటలోని శంకరమఠంలో జరిగిన చోరీ ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల సమాచారం మేరకు.. మూలాపేట ఈఎస్సార్‌ఎం స్కూల్ సమీపంలో శంకరమఠం ఉంది. ఈనెల 19వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో గుర్తుతెలియని దుండగుడు మఠం గోడదూకి లోనికి ప్రవేశించారు. మఠంలోని సుబ్రహ్మణ్యంస్వామి శూలం, ఆకాశదీపం, పంచలోహ కళశాలు, నగదు పెట్టె, ఫోకస్ లైట్లను అపహరించుకుని వెళ్లారు. ఈఘటనపై శంకరమఠం మేనేజర్ ఉషాకుమారి బుధవారం రాత్రి చిన్నబజారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మఠంలోని సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

గాయపడిన వ్యక్తి మృతి

నెల్లూరు(క్రైమ్) : రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి గురువారం మృతిచెందారు. సౌత్ ట్రాఫిక్ పోలీసుల సమాచారం మేరకు.. చంద్రమౌళి నగర్‌కు చెందిన వి.సురేంద్ర (45), సృజన దంపతులకు ముగ్గురు సంతానం. ఆయన ఆటోనగర్‌లో ప్రొక్లెయిన్ మెకానిక్‌గా పనిచేస్తున్నారు. ఈనెల 18వ తేదీ రాత్రి సురేంద్ర పొదలకూరు రోడ్డువైపు నుంచి స్కూటీలో వెళ్తూ కేన్సర్ హాస్పిటల్ సమీపంలో బర్రెను ఢీకొన్నాడు. ఈ ఘటనలో అతనికి తీవ్రగాయాలైంది. నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అపార్ నమోదును వేగవంతం చేయండి


ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహిస్తున్న ఆర్‌ఐఓ

నెల్లూరు (టౌన్) : జూనియర్ కళాశాలల్లో అపార్ నమోదును వేగవంతం చేయాలని ఆర్‌ఐఓ ఆదూరు శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక స్టోన్ హౌస్‌పేటలోని ఆర్‌ఐఓ కార్యాలయంలో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో అపార్ నమోదు తక్కువగా ఉందన్నారు. అపార్ నమోదును ప్రతి ప్రిన్సిపల్ సీరియస్‌గా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే స్థానిక ఎంఈఓ, సీఆర్పీల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీఆర్పీలు విష్ణువర్ధనరావు, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రూసెల్లోసిస్ వ్యాధిని నివారించాలి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారులు

నెల్లూరు రూరల్ : పశువుల్లో బ్రూసెల్లోసిస్ వ్యాధిని పూర్తిస్థాయిలో నివారించాలని కలెక్టర్ ఆనంద్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ పోస్టర్‌ను కలెక్టరేట్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతులు పెయ్యదూడలకు టీకా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రమేష్‌నాయక్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్లు టి.సోమయ్య, డాక్టర్ ఎం.నాగమణి, సహాయ సంచాలకుడు జె.చైతన్య కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

24న సత్యనారాయణస్వామి వ్రతం

నెల్లూరు రూరల్ : కార్తీక మాస మహా రుద్రాభిషేకం, బ్రాహ్మణ వన సమారాధన, సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాన్ని ఈనెల 24వ తేదీ నిర్వహిస్తున్నామని జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి అధ్యక్షుడు గుడ్లదొన వాసుదేవ రావు అన్నారు. నగరంలోని జర్నలిస్టు భవనంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. తొలుత ఇందుకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో కొండాయపాళెం గేట్ సమీపంలోని అష్టలక్ష్మి దేవస్థానం శ్రీకృష్ణ యోగ మందిరంలో ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 516 మంది బ్రాహ్మణ దంపతులతో మహా రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, బ్రాహ్మణ వన సమారాధన జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే దంపతులకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. పూజా సామగ్రిని కూడా సమకూరుస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి ఇనుకపల్లి కామేశ్వరప్రసాద్, కోశాధికారి దుద్దుకూరు రమేష్, మహిళా అధ్యక్ష, కార్యదర్శి నాగలక్ష్మి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పరమేశ్వరునికి మహా రుద్రాభిషేకం రేపు


ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

నెల్లూరు(బృందావనం) : కార్తీక మాసం సందర్భంగా సింహపురి ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో బాలాజీనగర్‌లోని త్యాగరాజ కల్యాణ మండపంలో శనివారం ఈశ్వరునికి మహా రుద్రాభిషేకం జరుగనుందని నిర్వాహకుడు ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ తెలిపారు. అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను త్యాగరాజ కల్యాణ మండపంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్ట మట్టితో చేసిన 365 శివలింగాలకు మహాలింగార్చన నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 11 రకాల విశేష ద్రవ్యాలతో పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులకు శ్రీశైలం మహాక్షేత్రం నుంచి లడ్డూ ప్రసాదాన్ని తెప్పించి అందజేయనున్నామన్నారు. సమావేశంలో నిర్వాహకులు కేవీఎస్ చంద్రశేఖర్, పసుపులేటి మల్లికార్జున, సుబహాన్‌బాషా, టీవీ శేషయ్యనాయుడు, వేమిరెడ్డి శ్రీహరిరెడ్డి, దేవళ్ల రామచంద్రారెడ్డి, జలదంకి రమేష్, శ్రీహరి, మౌళి పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘ సభ్యులు

నెల్లూరు రూరల్ : జిల్లా కమ్మర(ఎస్టీ) ఐక్య సంక్షేమ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడిగా పాలగుడి రామస్వామి, జనరల్ సెక్రటరీగా కంద్రాతి వెంకటరమణయ్య ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరు కలెక్టర్ ఆనంద్‌ను ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.

కలెక్టర్ పర్యటన నేడు

కొడవలూరు: నార్తురాజుపాళెం వినాయక నగర్ గిరిజన కాలనీలో కలెక్టర్ ఒ.ఆనంద్ శుక్రవారం పర్యటిస్తారని ఏఆర్డీ సంస్థ ప్రతినిధి పావని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పీఎస్సార్ కల్యాణ మండపంలో గిరిజనుల సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చిస్తారని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న హస్తకళా ప్రదర్శన



నెల్లూరు(బృందావనం) : నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్ ఎదురుగా ఉన్న మైదానంలో కళాంజలి ఆర్ట్స్, క్రాఫ్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'న్యూ క్రాఫ్ట్ ఇండియా బజార్' సింహపురీయులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా నిర్వాహకుడు ఎం.శ్రీనివాస్ గురువారం మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత, హస్త కళాకారులకు అండగా ఉండాలన్న సంకల్పంతో వారి ఉత్పత్తులను డైరెక్ట్ మార్కెటింగ్ ద్వారా ప్రదర్శన, అమ్మకాలు సాగిస్తున్నామన్నారు.

ప్రతిరోజు ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు ప్రదర్శన ఉంటుందన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం


సర్టిఫికెట్లతో విద్యార్థులు

నెల్లూరు (క్రైమ్) : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రంగనాయకులపేటలోని గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు గురువారం సర్టిఫికెట్లను అందజేశారు. గ్రంథాలయ అధికారి బి.అరుణ, జిల్లా సైన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మురిగిపూడి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE 42nd ADDL CITY CIVIL AND SESSIONS JUDGE AT BENGALURU (CCH 42)
Ex. Petn. No.292/2022
BETWEEN: Sri. Suresh.H.L, S/o Late.H.N. Lingegowda aged about 58 years R/at. S-03, Ram Sannidhi Apartment, 189, Nagappa Street, Palace Guttahalli, Malleshwaram, Bengaluru-560003 ...DecreeHolder
AND
M/s Deviram Projects. A Partnership Firm and another ...Judgement Debtors
NOTICE TO THE JUDGMENT DEBTORS.
1. M/s Deviram Projects. A Partnership Firm, Siddappa Building, 7th Cross, C.V. Raman Nagar, Bengaluru-560093. Represented by its Managing Partners, a) Sri. S.S.Vijay Kumar, b) Sri. K. Thulasi Ram.
2. M/s. Kalasam Properties, A Partnership Firm, 417, 1st Floor, 12th Cross, Opp. To Swimming Pool, Sadashivanagar, Bengaluru-560051. Represented by its Managing Partner Sri. T. Shashidhar Reddy
WHEREAS, the above named Decree Holder has filed the above Execution Petition for recovery of money of Rs. 12,00,000/- against the Judgment Debtors and such other relief the earnest amount received under Agreement of Sale (Ex.P.3) along with interest at the rate of 10% p.a from the date of Agreement till realization and also pay costs of the suit. You are hereby summoned to appear in person or through a Pleader they instructed before the City Civil Court, (CCH-42) Bengaluru.
Take Notice that in default of your appearance On the 13/12/2024 at 11.00 am. The Petition will be heard and determined in your absence placing you as Ex parte.
Given under my hand and Seal to this Court on this 14th day of November 2024.
By Order of the Court
Sd/- Senior Sheristedar
City Civil Court, Bengaluru
Advocate for Petitioner:
K. Jesu Prasad, Advocate, No.106, 2nd D Cross, OMBR Layout, Banaswadi, Bengaluru-560043. Mob: 9036406277



